**Name of publication: Andhra Jyothi**

**Date: November 29, 2019**

# వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

- భూ గర్భ జలాలను వృద్ధి చేయాలి
- అప్పుడే మానవాళికి భవిష్యత్
- జిల్లా జల శక్తి అభియాన్ కమిటీ చైర్మన్ ఎల్ఎస్ చాంగ్ సన్



కోడూరులో చిత్రావతి నది వద్ద చెక్‌డ్యాం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చాంగ్ సన్

**చిలమత్తూరు, నవంబరు 28:** వర్షపు నీటిని ఒడిసి పట్టి నిల్వ చేయాలని, భూ గర్భ జలాలను పెంపొందించాలని, అప్పుడే మానవాళికి భవిష్యత్తు ఉంటుందని జిల్లా జల శక్తి అభియాన్ కమిటీ చైర్మన్ ఎల్ఎస్ చాంగ్ సన్ అన్నారు. మండలంలో గురువారం ఆమె పర్యటించి జల శక్తి అభియాన్ పథకం ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించారు. ముందుగా కోడూరు సమీపంలోని చిత్రావతి నదిపై సెహగల్ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న చెక్‌డ్యాంల నిర్మాణాలను పరిశీలించారు. తర్వాత మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించి అక్కడ వర్షపు నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. భూగర్భజలాలు ప్రమాద స్థాయికి పడిపోయాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటాయని, వాటిలో 26 మండలాల్లో పరిస్థితి పూర్తి అధ్వానంగా ఉందని అన్నారు. వాటిని బ్లాకులుగా గుర్తించి భూగర్భజలాల అభివృద్ధికి జలశక్తి అభియాన్ పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 257 బ్లాకులు గుర్తించడం జరిగిందని, రాష్ట్రంలో 9 జిల్లాల్లో 68 మండలాల్లో బ్లాకులను గుర్తించినట్లు చెప్పారు. అనంతపురం జిల్లాలో 26 మండలాల్లో జల శక్తి అభియాన్ పనుల్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా భూగర్భజలాల అభివృద్ధి కోసం ఐదు అంశాలపై దృష్టి పెట్టామన్నారు. నీటి పరిరక్షణ, వర్షపు నీటి పరిరక్షణ, కుంటలు, చెరువులు పునరుద్ధరణ, ఇంకుడు గుంతలు, వాటర్ షెడ్ పనులు, అటవీకరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భజలాలను అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీలు శ్రీవిద్య, శివానందనాయక్, శేఖరరెడ్డి, లావణ్య, లింగమూర్తి, స్థానిక ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

**పలు గ్రామాల్లో జలశక్తి అభియాన్ కేంద్రం బృందం పర్యటన**

**పరిగి:** జలశక్తి అభియాన్ కేంద్రం బృందం సభ్యులు స్వప్నాలి, బరమన్ గురువారం మండలంలో పర్యటించారు. ఇటీవల జలశక్తి అభియాన్ నిధులతో భూగర్భజల వనరుల అభివృద్ధికి చేపట్టిన పనులు పరిశీలించారు. కాలువ పల్లి సమీపంలోని నిర్మించిన సబ్‌సర్ఫేస్‌డ్యామ్‌లు పరిశీలించారు. అనంతరం సుబ్బరాయనపల్లిలో చేపట్టిన ఫారంపాండ్‌లు, డ్రైల్యాండ్ హార్టికల్చర్, రీచార్జ్ బోర్‌వెల్, ఇంకుడు గుంతలు పరిశీలించారు. వీరి వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు ఇరిగేషన్ ఏఈ నాగరత్న, ఏపీఓ సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 29 November 2019
https://epaper.andhrajyothy.com/c/46298125

## Have to increase the groundwater levels

Chilamatturu, November 28: Changson, Chairman of the Central Jal Shakti Abhiyaan Committee, said that everybody has to catch and conserve rainwater then only will have the future for human beings. On Thursday, she travelled and observed the works which are undergoing under the Jal Shakti Abhiyaan. Earlier she had visited the check dam works upon the Chitravati River near by the Koduru village by the Sehgal Foundation. She also saw the soak pits which were constructed to conserve the rainwater in KGBV at the centre of Mandal. She said that the groundwater levels was constantly falling. She said there the situation of groundwater in 26 mandals of the district is grim. In Anantapur district, works are undergoing in 26 mandals under the Jal Shakti Abhiysan. Mainly concentrating on five issues to improve the groundwater, she explained that they are undertaking the activities of water conservation, rainwater conservation, rejuvenation of ponds, tanks, soak pits, watershed activities, and afforestation. She appealed to everybody to catch every water drop and to conserve to increase the groundwater level. Sri Vidya, APD, Shivanand Nayak, Shekar Reddy, Lavanya, Lingamurthy and the staff of the local MGNREGS attended the programme.